కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

మానకొండూర్: మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేందాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి అన్నారు. గురువారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పంటను కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని, తాలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో హాకా డీఎంఏ కృష్ణయ్య, డీఎస్‌వో సురేశ్‌రెడ్డి, అధికారులు రజనీకాంత్‌రెడ్డి, రామానుజాచారి, వెంకటేశ్వరావు, మనోహర్, బోయిని లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరిశీలించారు. వెంట అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, సొసైటీ సిబ్బంది ఉన్నారు.


ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి

క్లుప్తంగా

రోడ్డు పనులు పరిశీలన


పనులు పరిశీలిస్తున్న శాంతికుమార్

చొప్పదండి: పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులను మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ గురువారం పరిశీలించారు. రోడ్డువెడల్పు, డివైడర్ పనులు కొనసాగుతుండటంతో పనుల నాణ్యత, రోడ్డుపై ట్రాఫిక్ ఏర్పడకుండా ఇరువైపులా మట్టి చదును చేసి వాహనదారులకు అనుకూలంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వారసంత స్థలం మార్పు

చొప్పదండి: పట్టణంలోని అంగడిబజార్‌లో శుక్రవారం జరిగే వారసంతను ఎన్నికల దృష్ట్యా పాత గ్రామపంచాయతీ ఎదుట గాంధీ సెంటర్‌కు మార్చినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు. 3 నుంచి నామినేషన్ ప్రక్రియ మొదలు కానుండటంతో తహసీల్దార్ కార్యాలయానికి ఇరువైపులా వందమీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఆంక్షల మూలంగా వారసంతను మరో చోటికి మార్చామని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు గాంధీసెంటర్‌లోనే సంత నిర్వహిస్తామని అందరూ గమనించాలని కోరారు.

రేపు సీపీఐ కౌన్సిల్ సమావేశం

చిగురుమామిడి: హుస్నాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో 4న నియోజకవర్గస్థాయి జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహిస్తామని, ముఖ్య అతిథిగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరవుతారని నేతలు అందె స్వామి, నాగెల్లి లక్ష్మారెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్‌తో పొత్తులు పూర్తి స్థాయిలో కొలిక్కి రానందున కార్యకర్తలు సంయమనం పాటించాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ రాజ్యాంగాన్ని కాపాడటానికి దేశ వ్యాప్తంగా వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తుల ఏకీకరణతో సీపీఐ ఇండియా కూటమిలో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు.

రేపు ప్రజా గర్జన సభ


మాట్లాడుతున్న రాచపల్లి సాగర్

జమ్మికుంట: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియంలో 4న నిర్వహించే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాచపల్లి సాగర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో మాట్లాడారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన పీఎం మోదీ కులాల వారీగా మహిళల వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను కార్పొరేటర్లకు అప్పనంగా దోచి పెడుతున్నాడని, దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ దేశం నుంచి తరిమికొట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పొడేటి వేణు, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీశ్, నాయకులు వడ్లూరి అరుణ్, మొలుగూరి రాజేందర్, శనిగరం తరుణ్‌కుమార్, రాచపల్లి వంశీ, రజనీకుమార్ పాల్గొన్నారు.

రూ. ఐదువేలు విరాళం

జమ్మికుంట: పట్టణంలోని బాల వికాస స్వచ్ఛంద సంస్థ నిర్వాహక మేనేజర్ పబ్బు సులోచనకు టీజేఈపీపీ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ గురువారం రూ.ఐదువేలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు

మానకొండూర్‌రూరల్: మండలంలోని శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి, లలితాపూర్ గ్రామాల్లో గొర్రెలకు, మేకలకు గురువారం పీపీఆర్ టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అరవింద్, సిబ్బంది బలరాం, విజయలక్ష్మి, సమత, మమత, రాణి, అనిత, వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లెకు చెందిన బామండ్ల రాజయ్య ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు గురువారం పరామర్శించారు. అనంతరం యాభై కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఆంజనేయులు, తిప్పర్తి పరిపూర్ణాచారి, బామండ్ల రాజేందర్, శ్రీనివాస్, ఆంజనేయులు, చంద్రయ్య, పోశయ్య, అశోక్ పాల్గొన్నారు.

వీణవంక: మండలంలోని కొండపాక గ్రామంలో ఇటీవల మృతిచెందిన 14 మంది కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. నాయకులు సుధాకర్, రాజ్‌కుమార్, గిరిబాబు, ఇదునూరి భూమయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలు చేతులెత్తేశాయి

• ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక: రుణమాఫీ చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని, బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలు చేతులెత్తేశాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హుజూరాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మీ బిడ్డగా ఆశీర్వదిస్తే రూ.వెయ్యి కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. బేతిగల్, కనపర్తి, నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొంగుపట్టి భిక్ష అడుగుతున్నా నా భర్తకు అవకాశం ఇవ్వండి, ఏ ఆపద వచ్చిన మీకు అందుబాటులో ఉన్నాడని కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని ప్రజలను వేడుకున్నారు. బేతిగల్‌లో కౌశిక్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ లత, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బాల కిషన్‌రావు, సాదవరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రావు, రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, సర్పంచులు సౌజన్య, రమేశ్, సారయ్య, ప్యాక్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు కావ్య, మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతి, రవీందర్‌రావు, తిరుపతిరెడ్డి, ఉన్నారు.


బేతిగల్‌లో సతీమణితో కలిసి కౌశిక్‌రెడ్డి ప్రచారం

హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లికి చెందిన పలువురు యువకులు పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గందె శ్రీనివాస్, రవీందర్ రావు తదితరులు ఉన్నారు.

స్థానికేతరులు సమస్యలను పట్టించుకోరు

• ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తాను రెండోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే, సుంకె రవిశంకర్ కోరారు. మండలంలోని కురిక్యాల గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎన్నికల సమయంలో వచ్చిపోయే స్థానికేతర నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోరని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిందేమి లేదన్నారు.

రూ. 120 కోట్లతో అభివృద్ధి చేశా

చొప్పదండి: చొప్పదండి పట్టణాన్ని రూ.120 కోట్లతో అభివృద్ధి చేశా, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పట్టణానికే తలమానికమని సుంకె రవిశంకర్ అన్నారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చానని, రాష్ట్ర అభివృద్ధిని బీజేపీ, కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతున్నాయని విమర్శించారు. మూడోసారి అధికారంలోకి రాగానే మేనిఫెస్టో అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, ఎంపీపీ రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, ఏనుగు రవీందర్‌రెడ్డి, మాచర్ల వినయ్‌కుమార్, గుర్రం భూమారెడ్డి, కౌన్సిలర్‌లు, తదితరులు పాల్గొన్నారు.


చొప్పదండిలో ప్రచారం చేస్తున్న రవిశంకర్

వివిధ గ్రామాల్లో రసమయి ప్రచారం

శంకరపట్నం: ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి అధికారంలోకి వస్తామని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని రాజాపూర్, కన్నాపూర్, ధర్మారం గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు మహిళలు సంక్షేపథకాలు రాలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మూడోసారి అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు, గృహలక్ష్మి పథకం అమలు చేస్తామన్నారు. కల్యాణలక్ష్మి రూ. రెండు లక్షలకు పెంచుతామన్నారు. సమయం గడిచిపోవడంతో గద్దపాకలో జరగాల్సిన ప్రచారం రద్దుచేసుకున్నారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరాంరెడ్డి, ఎంపీటీసీలు భాగ్యలక్ష్మి, లచ్చమ్మ, వైస్‌ఎంపీపీ అనిల్, మహిపాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

సైదాపూర్: మండలంలోని గుజ్జులపల్లి, ఇతర గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ తనయుడు ఇంద్రనీల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌కు ఓటేయాలలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వలేదు

హుజూరాబాద్: మాదిగల హక్కులను పట్టించుకోని బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి హుజూరాబాద్ నియోజకవర్గంలో మద్దతు ఇవ్వమని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేకుంట సునీల్ అన్నారు. గురువారం మధువని గార్డెన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో మాదిగలకు ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఎస్సీల్లోని ఇతర వర్గాలకు రాజకీయ పదవులు కట్టబెట్టారన్నారు. హక్కుల కోసం ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టిందని, బీఆర్‌ఎస్ మాదిగల వ్యతిరేక పార్టీ అని అన్నారు. బహుజనులకు అండగా ఉన్న ఈటల రాజేందర్‌కు మద్దతిస్తామన్నారు. సమావేశంలో మాదిగ హక్కుల దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ కవ్వంపల్లి రవీందర్, ఎలుకపల్లి జనార్దన్, జిల్లా అధ్యక్షులు మాట్ల రమేశ్, వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రేకుంట సునీల్

●ఎన్నికల నియమావళికి అనుగుణంగా నామినేషన్లు సమర్పించాలి

హుజూరాబాద్: ఎన్నికల నియమావళికి అనుగుణంగా అభ్యర్థులు నామినేషన్లు సమర్పించాలని హుజూరాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజు స్పష్టం చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నామినేషన్‌కు ఫారం 28 సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

●ఎన్నికల నింబంధనలపై అవగాహన

గన్నేరువరం: ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలని ఎస్సై చందా నరసింహారావు అన్నారు. మండలంలోని ఖాసీంపేట గ్రామంలో గురువారం ఎన్నికల నింబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం మండలంలోని గునుకులకొండాపూర్ ప్రధాన చౌరస్తాలో గురువారం రాత్రి ఎస్సై వాహనాలు తనిఖీ చేశారు.

●నామినేషన్‌కు రూ.15 వేల విరాళం

గంగాధర: మండలంలోని రంగరావుపల్లి గ్రామానికి చెందిన రైతు నిమ్మ మల్లారెడ్డి గురువారం బూర్గుపల్లిలోని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నివాసంలో నామినేషన్ కోసం రూ.15 వేల విరాళం అందజేశాడు. నామినేషన్ వేయడానికి రవిశంకర్‌కు తనవంతుగా విరాళం ఇస్తున్నట్లు పేర్కొన్నాడు.

●రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాగి శేఖర్

రామడుగు: కాంగ్రెస్ పార్టీ చొప్పదండి రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని కరీంనగర్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నాగి శేఖర్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం మాట్లాడారు. పలుమార్లు టికెట్ ఆశించినా కేటాయించలేదని, ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, జితేందర్, పలువురు పాల్గొన్నారు.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

• ఏఐసీసీ కార్యదర్శి క్రిష్టోఫర్ తిలక్

వీణవంక: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, రాష్ట్రంలో ఉద్యోగాలు నిల్.. మందుషాపులు ఫుల్‌గా ఉన్నాయని ఏఐసీసీ కార్యదర్శి క్రిష్టోఫర్ తిలక్ విమర్శించారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేసీఆర్ సర్కారు చేతులెత్తేసిందని, ప్రజలు బీఆర్‌ఎస్‌పై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని, హుజూరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, ఇంటింటికీ ఆరు గ్యారంటీలు వివరించాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నాగమధు యాదవ్, సీనియర్ నాయకులు క్రిష్టారెడ్డి, భగవాన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, సాహెబ్‌హుస్సేన్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సునీల్, సారంగపాణి, కొండాల్‌రెడ్డి ఉన్నారు.


మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని ఒడితెల ప్రణవ్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు హాల్‌లో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. కార్యకర్తలే పార్టీకి బలమని, ఇంటింటికీ తిరుగుతూ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్‌ఎస్‌పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, కాంగ్రెస్ అధికారం చేపడుతుందని క్రిష్టోఫర్ తిలక్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వర్, ఏపీ ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు, సాయిని రవి, సారంగపాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

• హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్

సైదాపూర్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. సబ్బండవర్గాల పోరాటాలతో ఏర్పడిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతుల్లో బందీ అయిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఆకునూర్, రాయికల్, బొమ్మకల్, అమ్మనగుర్తి, గుండ్లపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. పదేళ్లలో మట్టిరోడ్లు తారురోడ్డుకు నోచుకోలేదన్నారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు ఇంట్లో సంక్షేమం–ఇంటి ముందు అభివృద్ధిగా కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఇచ్చిన హామీలు నెరవేర్చిందని, ఇప్పుడు అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సత్యప్రసన్న, మండల అధ్యక్షురాలు చాడ చైతన్యరెడ్డి, ఎంపీటీసీలు చాంద్‌పాషా, అరుణమల్లయ్య, గుండారపు శ్రీనివాస్, రాఘవులు, జున్నూతుల రాజేందర్‌రెడ్డి, మిట్టపెల్లి కిష్టయ్య, మ్యాకల రవీందర్, చాడ కొండాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, మద్దూరి రవీందర్‌రెడ్డి, ఎర్రల శ్రీనివాస్,దాసరి సందీప్ పాల్గొన్నారు.


మహిళలతో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

నాగరాజు చేరికతో బీఆర్‌ఎస్‌కు మరింత బలం

మానకొండూర్: బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు చేరికతో బీఆర్‌ఎస్‌కు మరింత బలం చేకూరినట్టేనని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. నాగరాజు ఇటీవల రాజీనామా చేసి సుమారు ఆరు వందల మందితో గురువారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. బీజేపీలో 32 ఏళ్లు పనిచేసి పార్టీ మోసాన్ని బీఆర్‌ఎస్‌లో చేరారని మంత్రి స్వాగతం పలికారు. నాగరాజు, దరువు ఎల్లన్న చేరికతో మానకొండూర్, సిరిసిల్లకు మేలు జరుగుతుందని, సరైన నిర్ణయం తీసుకున్నందుకు అభినందించారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం అందరూ భాగస్వాములవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీలో కష్టపడే వారికి తప్పకుండా భవిష్యత్ ఉంటుందన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, కరీంనగర్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు, తదితరులున్నారు.


బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

సమన్వయంతో ముందుకెళ్లాలి

హుజూరాబాద్: పాడి కౌశిక్‌రెడ్డి గెలుపు కోసం బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి నివాస గృహంలో గురువారం మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు తెలియజేయాలన్నారు. బూత్ స్థాయి నుంచి ప్రచారం హోరెత్తించాలన్నారు.

'ఈటల' రాజీనామాతోనే దళితబంధు

ఇల్లందకుంట: ఈటల రాజేందర్ రాజీనామాతోనే హుజూరాబాద్‌లో దళితబంధు అమలు చేశారని ఈటల జమున అన్నారు. వంతడ్పుల, బూజునూరు, రాచపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాచపల్లిలో బతుకమ్మ, బోనాలు ఎత్తుకున్నారు. హుజూరాబాద్ ప్రజలు చైతన్యంతో ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జోత్స్న, సత్యనారాయణరెడ్డి, పల్లపు రవి, ఎండీ షఫీ, నాయకులు పాల్గొన్నారు.


నెత్తిన బోనంతో జమున

●కేసీఆర్ మేనిఫెస్టో పేదలకు రక్షణ కవచం

జమ్మికుంట: రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, బీఆర్‌ఎస్ మేనిఫెస్టో పేదలకు రక్షణ కవచమని హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. జగ్గయ్యపల్లి, మాచనపల్లి, అబాది జమ్మికుంట, జమ్మికుంట టౌన్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదు గంటల కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్ కావాలో.. 24గంటలు ఇస్తున్న కేసీఆర్ ప్రభుత్వం కావాలో ఆలోచన చేయాలన్నారు. టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కేడీసీసీ వైస్‌చైర్మన్ రమేశ్, ఎంపీపీ మమతప్రసాద్, జెడ్పీటీసీ శ్రీరాంశ్యాం పాల్గొన్నారు.

●సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలి

హుజూరాబాద్: మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కౌశిక్‌రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం సైనికుడిలా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

నియామకం

కాంగ్రెస్ పార్టీ సైదాపూర్ మండల మహిళా అధ్యక్షురాలిగా చైతన్యరెడ్డి

సైదాపూర్: కాంగ్రెస్ పార్టీ సైదాపూర్ మండల మహిళా అధ్యక్షురాలిగా దుద్దెనపల్లి ఎంపీటీసీ చాడ చైతన్యరెడ్డిని నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు సత్యప్రసన్న గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో మహిళల సమస్యల పరిష్కారంలో చురుగ్గా పనిచేస్తున్న చైతన్య కృషిని అభినందిస్తూ, మండల అధ్యక్షురాలిగా నియమించినట్లు సత్యప్రసన్న తెలిపారు. పార్టీ పటిష్టతకు పాటుపడతానని, నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షురాలు, హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్, సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు దొంత సుధాకర్‌కు చైతన్యరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శిగా అశోక్

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శిగా మ్యాకమల్ల అశోక్‌ను నియమిస్తూ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు గురువారం నియామకపత్రం అందజేశారు. సోనియాగాంధీ నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథాకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, ఎగ్గెటి సదానందం, నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడిగా అజ్గర్‌పాషా

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన ఎండీ.అజ్గర్‌పాషాను కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా గురువారం నియామకమయ్యారు. నియామకానికి సహకరించిన మైనార్టీ సెల్ రాష్ట్ర ఇన్‌చార్జి ఫారణిఅజ్మి, జిల్లా అధ్యక్షుడు ఎండీ.తాజొద్దీన్, నియోజకవర్గ అధ్యక్షుడు సలీంపాషా, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితెల ప్రణవ్, మండల అధ్యక్షుడు ఇంగ్లే రామారావు, నాయకుడు వంగ రామకృష్ణకు అజ్గర్‌పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన సహకార సంఘం డైరెక్టర్ పురంశెట్టి బాలయ్య, మాజీ సర్పంచ్ గువ్వ వీరయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు వరాల మల్లేశం, వరాల సత్తయ్య, పురంశెట్టి రమేశ్, నూకల ప్రవీణ్ పలువురు నాయకులు, కార్యకర్తలు కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యానారాయణ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌తో సుస్థిరపాలన సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని సత్యనారాయణ అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు నమ్మకం కలిగిందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు గుర్రం వాసుగౌడ్, దుడ్డు మల్లేశం, సముద్రాల జానీ, తిరుపతి, వరాల సత్తయ్య, ఓదేలు, కోటీ పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలోని పచ్చునూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ ఎంపీటీసీ, వైస్‌ఎంపీపీ గోపు మధుసూదన్‌రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. రంగపేటకు చెందిన ఉపసర్పంచ్ మల్లారెడ్డి, వార్డుసభ్యుడు గోపు శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్‌ఎస్ మోసపూరిత ప్రకటనలు నమ్మకనే కాంగ్రెస్‌లో చేరుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ మాజీ ఉపసర్పంచ్ తుమ్మ వెంకటపతితో పాటు పలువురు గురువారం డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యానారాయణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

గర్శకుర్తిలో మేడిపల్లి ప్రచారం

గంగాధర: పదేళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం కోరారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే గర్శకుర్తిని సిరిసిల్ల తరహాలో అభివృద్ధి చేస్తానని, మండల కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. గర్శకుర్తిలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినా ప్రజలు, రైతాంగ సమస్యలపై పోరాటం చేశానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రచారంలో నాయకులు పురమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి,రోమాల రమేష్, బూర్గు గంగన్న, చిప్ప లావణ్య, చక్రపాణి, వొడ్నాల యగ్నేశ్, శ్రీధర్,గుండా రాజేశం, మల్లికార్జున్, వీరేశం, షాదుల్లా, కరీం పాల్గొన్నారు.